www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 27 మార్చి 2024

5

తూర్పుగోదావరి



నిబంధనలపై పున:పరిశీలన చేయాలని వినతి

రాజమహేంద్రవరం : ఎన్నికల్లో కరపత్రాల పంపిణీకి అనుమతి తీసుకోవాలన్న నిబంధనను, ఇంటింటికీ క్యాంపెయిన్ కోసం 48 గంటల ముందు రిటర్నింగ్ ఆఫీసర్ అనుమతి తీసుకోవాలనే అంశంపై పున:పరిశీలన చేయాలని ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల సమావేశంలో సిపిఎం ప్రతినిధి బృందం కోరింది. పార్టీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన జెండా పోల్స్, బ్యానర్స్ తొలగించకుండా ఆదేశాలు ఇవ్వాలని, మేడే కి ఎటువంటి ఆంక్షలు లేకుండా అను మతించాలని కోరారు. కర్నూలు, రాజమండ్రి జిల్లాల్లో ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు జెండా పోల్స్, జెండా దిమ్మెలు తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇతర జిల్లాల్లో తొలగించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 2019లో బైండోవర్ కేసుల పేరుతో పార్టీల కార్యకర్తలను స్టేషన్‌కి పిలిచి వేధించడం సరికాదన్నారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.హరికిషోర్ హాజరయ్యారు.

బరిలో గెలిచేదెవరు.?

- కీలకంగా మారిన కాకినాడ ఎంపీ స్థానం
- పిఠాపురంలో పవన్ పోటీతో ఆసక్తికరం
- వైసిపి, జనసేన మధ్య హోరాహోరీ పోరు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాకినాడ లోక్‌సభ స్థానం రాష్ట్రంలో కీలకంగా మారింది. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం అసెంబ్లీ స్థానం దీని పరిధిలోనే ఉండడం ఒక కారణమైతే, రాష్ట్రంలో జనసేన పోటీ చేస్తున్న రెండు స్థానాల్లో ఇదొక్కటి కావడం మరో కారణం. వీటితోపాటు ఇప్పటికే వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ నాలుగోసారి బరిలో ఉండడం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ నేపథ్యంలోనే వచ్చే సాధారణ ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు చుట్టూ ఆసక్తికరంగా రాజకీయాలు కనిపిస్తున్నాయి. అనేక మంది దృష్టిని ఆకర్షిస్తున్నాయి.



చలమలశెట్టి సునీల్
వైసిపి ఎంపీ అభ్యర్థి



తంగెళ్ల ఉదయ్‌భాస్కర్
జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి

సునీల్ సత్తా చాటుతారా.?

ఇప్పటికే మూడు ఎన్నికల్లో మూడు పార్టీల తరపున బరిలోకి దిగి మూడు దఫాలు ఓటమి చవిచూసిన సునీల్ ఈసారి గట్టెక్కాలని ఆయన గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ప్రచారాన్ని ముమ్మరం చేశారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎలాగైనా ఈసారి గెలుపొంది తీరాలనే ఆకాంక్షతో పని చేసుకుంటున్నారు. 2014లో తాను పోటీ చేసిన వైసిపి నుంచి రెండోసారి బరిలోకి దిగుతున్నారు. ఒకసారి ఓటమి పాలైన పార్టీ తరపున రెండోసారి పోటీ చేయడం ఇదే మొదటిసారి కావడంతో ఈ ఎన్నికల్లో అవకాశాలు కలిసి వస్తాయని ఆయన అనుచరులు అంచనా వేస్తున్నారు. మరోవైపు సానుభూతి కూడా కలిసి వస్తుందని చెబుతున్నారు. అయితే అధికార వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థుల పనితీరును బట్టే ఎంపీ విజయవకాశాలు ఆధారపడి ఉంటాయని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని అసెంబ్లీ స్థానాల్లో వైసిపి అభ్యర్థులు ఏటికి ఎదురీదుతున్నారు. ఈ నేపథ్యంలో వాటిని అధిగమించడం ఎలా అనేది సునీల్ ముందున్న ప్రధాన కర్తవ్యంగా ఉంది. దీంతోపాటుగా వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎలు సహకరించకపోవడం కూడా ఒక కీలకంశంగా ఉండబోతుంది. వారందరినీ ఎలా సమన్వయం చేస్తారనే దానిని బట్టి సునీల్ విజయ అవకాశాలు ఆధారపడి ఉంటాయి.

జనసేన సంగతి ఏంటీ..?

మరోవైపు జనసేన అభ్యర్థిగా బరిలో ఉన్న తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్థానికేతరుడు అనే అంశాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు వైసిపి తీవ్రంగానే ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ఉదయ్ శ్రీనివాస్ ఏడాది కాలంగా పిఠాపురం అసెంబ్లీ స్థానంపై దృష్టి పెట్టి పని చేస్తున్నారు. అయితే అనూహ్యంగా అక్కడ పవన్ కళ్యాణ్ తెరమీదకు రావడంతో ఉదయ్ కాకినాడ పార్లమెంటు సీటుకి పోటీ చేయాల్సి వస్తుంది. ఈ పార్లమెంటు పరిధిలో ఆయనకు పరిచయాలు తక్కువగా ఉండడం, ఉదయ్ పేరు కూడా పెద్దగా వినని దాఖలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాటన్నింటినీ అధిగమించి రాబోయే 45 రోజుల కాలంలో ఏ రకంగా ఆయన ప్రజల్లోకి చొచ్చుకు వెళ్తారనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా కొన్నిచోట్ల టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థులు కూడా ప్రచారంలో వెనుకబడి ఉన్నట్లుగా కనిపిస్తుంది. దీంతో ఆయా ప్రచార వ్యవహారాలకు పదును పెట్టి మరింత ముందుకు దూసుకువెళ్లేందుకు శ్రీనివాస్ ఏ విధంగా ప్రయత్నం చేస్తారు..? ఆయన వ్యూహాలు ఏరకంగా పనిచేస్తాయనేది చూడాల్సివుంది. జనసేన గుర్తు కూడా కొత్తది కావడంతో అన్ని అసెంబ్లీ స్థానాల్లో ఏ మేరకు ప్రభావితం చేస్తుందన్నది కీలకంశంగా ఉంది. గడచిన ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లతో మూడో స్థానానికి పరిమితమైన పార్టీ ఈసారి పుంజుకుని మొదటి స్థానంలో నిలిచి విజేతగా ఎలా ఎన్నికవుతుంది.? అందుకు టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థులు, నేతలు ఏ మేరకు సహకరిస్తారనే దానినిబట్టే కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంలో ఫలితాలు ఉంటాయని అంతా భావిస్తున్నారు.

అభ్యర్థి మారతారా.?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్లమెంట్ బరిలో ఉదయ్ శ్రీనివాస్ పేరును ప్రకటించినప్పటికీ ఆయన గెలుపు అవకాశాలు తక్కువగా ఉంటాయని ఆ పార్టీ శ్రేణులు అంచనాలు వేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టిడిపి నుంచి సీటును ఆశించిన సానా సతీష్‌బాబు తన ప్రయత్నాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో పవన్ కళ్యాణ్‌తో భేటీ అయిన సతీష్ బాబు జనసేన నుంచి తనకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దాంతో ఉదయ్ శ్రీనివాస్ కాకుండా జనసేన తరపున సతీష్ బాబు పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి జగదీష్, ఇతర అధికారులు

గామన్ పనులపై ప్రతిరోజూ సమీక్ష

మరమ్మతుల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు
సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్

గామన్ వంతెన మరమ్మతు పనుల పురోగతిపై ప్రతి రోజూ సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. మంగళవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రవాణా, రోడ్లు భవనాలు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, ఇతర అధికారులు గామన్ బ్రిడ్జి అంశంపై సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ఇతర అనుబంధ శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. ఆర్‌జిబిఎల్ ప్రతినిధులు మరమ్మతులకు సంబంధించి నివేదిక అందించారన్నారు. బేరింగ్‌లు అందుబాటులో ఉంటే తక్షణం తదుపరి పనులను ప్రారంభించి కార్యచరణ ప్రణాళికా అందించాలని స్పష్టం చేశామన్నారు. గామన్ వంతెనకి సంబంధించిన పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించడానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం గామన్ వంతెన మరమ్మతుల నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో రవాణా శాఖ, పోలీసు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మొత్తం పనుల కోసం 8 బేరింగ్‌లు అవసరం అవుతాయని, మిగిలిన చోట్ల కూడా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని కంపెనీ ప్రతినిధులు, అధికారులను ఆదేశించామన్నారు. ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ గామన్ వంతెన మార్గంలో ఒక వైపు మాత్రమే ట్రాఫిక్ మళ్లింపు చేయనున్న దష్ట్యా ట్రాఫిక్ సమస్య రాకుండా పోలీస్, రవాణా, రెవెన్యూ అధికారులు అధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పి ఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ, గమన్ వంతెన నిర్వహణా సామర్ధ్యంపై తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. అనంతరం రోడ్ కం రైల్ వంతెన పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాజమండ్రి గోదావరీ బ్రిడ్జి లిమిటెడ్ (ఆర్‌జిబిఎల్) ఛీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎహెచ్.ఖురేషి, నేషనల్ హైవే ఇఇ సురేంద్రబాబు, ఆర్ అండ్ బి ఇఇ ఎస్‌బివి.రెడ్డి, ఆర్‌డిసి ఇఇ ఎ.శ్రీకాంత్, ఆర్‌టిఒ కెవి.కృష్ణారావు, లసా కన్సల్టెంట్ సీనియర్ బ్రిడ్జి తనిఖీ నిపుణులు మురళీధర్, ఆర్‌జిబిఎల్ సీనియర్ ఇంజినీర్ ఆశిష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని ఓడించండి : మధు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజమండ్రి బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురందేశ్వరని ఓడించాలని తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో పార్టీ విస్తతస్థాయి సమావేశం సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మధు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని మానవత్వాన్ని మంటగలుపుతున్న బిజెపిని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు బిజెపి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించడం హేయమైన చర్య అన్నారు. పోలవరం ప్రాజెక్టును నిర్మాణాన్ని విస్మరించారని ఆయన తెలిపారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్, ఇతర విభజన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి ఏం చేశారని బిజెపికి ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు. జిల్లా ప్రజలు చాలా చైతన్యవంతులు గలవారని, బిజెపి పప్పులు ఇక్కడ ఉడకబోవని మధు అన్నారు. అందరూ బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జ్యోతిరాజు, చింతలపూడి సునీల్, తోట లక్ష్మణ్, కె.శ్రీనివాస్, జట్లు సంఘ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న మధు



వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి- కడియం

ప్రభుత్వ నిబంధన ప్రకారం నిర్ణయించిన సమయంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రత్యేక కార్య నిర్వహణ అధికారుల బందం సభ్యులు అన్నారు. కడియంలో పలు సచివాలయాలను మంగళవారం వారు తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది ద్వారా జరుగుతున్న హెచ్‌ఎంఐఎస్, ఆర్‌సిహెచ్, రక్తహీనత కలిగిన గర్భిణులు, కిశోర బాలికలకు అందిస్తున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే పాఠశాలల చిన్నారులకు అందిస్తున్న సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. లబ్ధిదారులను విచారించి, సచివాలయాల ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ తనిఖీ బందంలో నేషనల్ హెల్త్ మిషన్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ స్టేటస్టికల్ అధికారి కుమారస్వామి, డిపిహెచ్ ఎన్.వసంతలక్ష్మి, స్థానిక వైద్యాధికారులు ఎం.మనిజ్యోష్ణ, ఎన్.నాగసాయిమౌర్య, ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రామకృష్ణ, మహిళా హెల్త్ సూపర్‌వైజర్ జి.కృష్ణకుమారి, ఎఎన్‌ఎం వై.నిర్మల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

వేసవి నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో వేసవి ఆకస్మిక ప్రణాళిక (మార్చి - జూన్) సమన్వయ శాఖల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వివిధ తాగునీటి సరఫరా పథకాల నిర్వహణా వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసుకోవాలన్నారు. ఏ రోజూ తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే డిఇ, ఎఇలదే ఈ బాధ్యత అని స్పష్టం చేశారు. కొత్తగా నిర్మించిన హౌసింగ్ కాలనీల్లో తాగునీటి, ఇతర అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యత ఉండేలా పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. బోర్లు, పంపు సెట్లు, అన్ని సిపిడబ్ల్యుఎస్ పథకాలు ఎటువంటి మరమ్మతులకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. పాడైతే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే ఇంజినీరింగ్ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

గోదావరీ నీటి లభ్యత అంశాలపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం సాధించడం చాలా కీలకమని తెలిపారు. 38 అడుగుల నీటి మట్టం వరకు ఉన్నా తాగునీటి సరఫరాకి ఎటువంటి ఇబ్బందీ లేదనీ, ప్రస్తుతం 45 అడుగులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. 35 అడుగులు నీటి మట్టం ఉన్న సందర్భంలో కూడా తాగునీటి సరఫరా గతంలో చేశామని మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. కొత్తగా నిర్మించిన కాలనీల్లో తాగునీటి సరఫరా, ఇతర వినియోగం కోసం ఏర్పాటు చేసిన మోటార్లు నిర్వహణా కోసం ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో తాగునీటి సరఫరా, సిపిడబ్ల్యుఎస్ పథకాల నిర్వహణ కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల లభ్యత ఉందని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఇ డి.బాలశంకరరావు, మైక్రో ఇరిగేషన్ అధికారి వై.శ్రీనివాస్, ఆర్‌ఎమ్‌సి అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, ఎస్ఇ జి.పాండురంగారావు, డ్వామా పీడీ ఎ.ముఖలింగం, పంచాయతీ, ఇరిగేషన్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ప్రజల్లో ధైర్యం నింపేందుకే కవాతు

ప్రజాశక్తి - చాగల్లు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి మంగళవారం పోలీసు కవాతు నిర్వహించారు. కొవ్వూరు రూరల్ సిఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చాగల్లు, నేలటూరు, మీనానగరం, ఊనగట్ల, నందిగంపాడు గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా చాగల్లు ఎస్ఐ పి.నాగరాజు మాట్లాడారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలీసు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - గోపాలపురం

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఇఆర్ఒ కె.లక్ష్మీశివజ్యోతి స్పష్టం చేశారు. మంగళవారం గోపాలపురం తహశీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఆర్ఒ లక్ష్మీశివజ్యోతి మాట్లాడారు. 2024 ఎన్నికలను పురస్కరించుకొని ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదలైందన్నారు. కావున ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని, మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మేరకు అనుమతులను తీసుకోవాలని సూచించారు. ప్రచారానికి ముందస్తు అనుమతిని తప్పని సరి అన్నారు. దరఖాస్తు చేసుకున్న 48 గంటల లోపల అనుమతి ఇస్తారన్నారు. ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 15వరకూ ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.వనజాక్షి, డిటి కృష్ణ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి ఘనస్వాగతం

ప్రజాశక్తి - గోపాలపురం

రాజమహేంద్రవరం నుంచి కొయ్యలగూడెం వెళ్తున్న నారా భువనేశ్వరికి గోపాలపురంలో టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. చంద్రబాబు అరెస్టు జరిగిన సమయంలో కొయ్యలగూడెం మండల పరిధిలోని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వారి కుటుంబాలను పరామర్శించడానికి ఆమె వెళ్తున్నారు. ఆమెకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. వెంకట్రాజు విజయం కోసం పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలన్నారు. అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, దేవరపల్లి మండల పరిధి అధ్యక్షులు అనిల్, సత్యనారాయణ, నాయకులు రాము, శరత్‌బాబు, శ్రీనివాసరావు, రమేష్, జగదీశ్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.



భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

పరీక్షకు 72 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో మూడు సెంటర్లలో మంగళవారం జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షకు 72 మంది గైర్హాజరయ్యారని ఎంఇఒలు వి.ఖాదర్‌బాబు, సిహెచ్.సుధాకర్ తెలిపారు. 507 మంది విద్యార్థులకు 435 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. చాగల్లు పరీక్ష కేంద్రంలో 209 మందికి 174 మంది, ఊనగట్ల పరీక్ష కేంద్రంలో 223 మందికి 192 మంది, మార్కొండపాడు పరీక్ష కేంద్రంలో 75 మందికి 69 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. చాగల్లు, ఊనగట్ల మరియుఉన్న గట్ల జడ్పీ హైస్కూల్ పదో తరగతి పబ్లిక్ సెంటర్లోకి ఫ్లైయింగ్ స్కేట్ వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి వి ఖాదర్ బాబు తెలిపారు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్ శ్రీనివాసరావు

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి - తాళ్లపూడి


ప్రజల అవసరాలను తీర్చడంలో మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం తహశీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో చల్లని నీరు తాగడానికి ఫ్రిడ్జ్ కంటే మట్టికుండలు బాగా పనిచేస్తాయన్నారు. జోడాల వెంకటేశ్వర మాట్లాడుతూ తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోటి ఉద్యోగులు, యువకులు అందిస్తున్న తోడ్పాటు మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డిటి భారతి, ఆర్.కిషోర్, సీనియర్ అసిస్టెంట్ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

జవాబుదారీగా పనిచేయాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎంతో జవాబుదారీ తనంతో కూడిన విధి నిర్వహణ నిర్వహించాల్సి ఉంటుందని రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ స్పష్టం చేశారు. మంగళవారం ఎంసిసి, తదితర బృందాల అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులు, బాధ్యతలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. ఎన్నికలని సజావుగా నిర్వహించే క్రమంలో ఎంసిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి బృందాలపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. సువిధ యాప్‌లో అనుమతులు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిష్పక్షపాతంగా ఉత్తర్వులు జారీ చేయలన్నారు. 48 గంటల ముందుగా అనుమతి తప్పని సరి అన్నారు. అనుమతి లేకుండా ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించే బృందాలు తనిఖీలు నిర్వహించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు జరిగేలా చూడాలని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన పలు సూచనలను జారీ చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్, సహాయ రిటర్నింగ్ అధికారి వైకెవి.అప్పారావు, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, మోటార్ వెహికలే ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్‌లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి పి.జగదీష్ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ గ్రూపుల్లో ప్రతి పోస్టుకూ అడ్మిన్లదే బాధ్యత అన్నారు. గ్రూప్‌లో యాడ్ చేసే ప్రతి సభ్యుడూ తప్పకుండా అడ్మిన్‌కి తెలిసి ఉండాలన్నారు. అభ్యంతకర, తప్పుడు వార్త, వదంతిపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూపు నుంచి తొలగించాలన్నారం. వివాదాస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ చర్యలు తీసుకోకుంటే అతడిపై పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేస్తామన్నారు. కుల, మత వర్గాల మధ్య విభేదాలకు, విద్వేషాలకు దారి తీసే పోస్టులు పెట్టడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, తప్పుడు, తెలియని సమాచారాన్ని వ్యాప్తి చేయడం సోషల్ మీడియా ట్రోలింగులు, ఆన్ లైన్ వేధింపులకు పాల్పడడం, మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు పెట్టడం నేరమన్నారు. ఇలాంటివి గుర్తిస్తే వెంటనే పోలీసుల వాట్సాప్ 9440796577కు తెలియజేయాలన్నారు.



టికెట్ల కేటాయింపులో మాలలకు అన్యాయం

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్ర వ్యాప్తంగా టికెట్ల కేటాయింపులో దళితులకు తీరని అన్యాయం చేస్తున్నారని మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ పేర్కొన్నారు. గోపాలపురంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉభయ పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు ఎస్‌సి నియోజకవర్గాలు ఉన్నాయని ఒక్క నియోజకవర్గంలో కూడా మాలలకు సీటు కేటాయించకపోవడం బాధాకరమన్నారు గోపాలపురం నియోజకవర్గంలో 40 ఏళ్ల నుంచి ఒక్కసారి కూడా మాలలకు టిడిపి టికెట్ ఇవ్వలేదన్నారు. పి.గన్నవరం నియోజకవర్గాన్ని టిడిపి సిరిపెల్ల రాజేష్‌కు కేటాయించగా, స్థానికుడు కాదని పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వాడిని ఆందోళన చేయగా ఆ సీటును జనసేనకు కేటాయించారన్నారు. బాపట్ల ఎస్‌సి పార్లమెంట్ స్థానాన్ని టిడిపి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ కేటాయించారన్నారు. అక్కడ మాల సామాజిక వర్గానికి చెందిన జెడి సేలం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తప్పిదాలను సరిచేసుకుంటే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను మాల సామజ వర్గానికి చెందిన ఓట్లు టిడిపికి పొందుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో మాలల జనాభా అధికంగా ఉన్నారని పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న చింతలపూడి గోపాలపురం కొవ్వూరు నియోజకవర్గంలో మాలలు అధికంగా ఉన్నారని వారిని విస్మరించడం టిడిపికి బిజెపి జనసేన కూటములకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దొడ్డి వెంకటేశ్వర్లు చోళ శ్రీను, మరపట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో మునిగి యువకుని మృతి

ప్రజాశక్తి - సీతానగరం

గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ మునిగిపోవడంతో యువకుడు మృతి చెందారు. మంగళవారం రఘుదేవపురం వడ్డీలపేటలో ఈ ఘటన చోటు చేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లా పోలవరం గ్రామానికి చెందిన గోపాల శివశంకర్ (21) తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురంలో వడ్డీలపేటలో బంధువులు ఇంటికి వచ్చాడు. మంగళవారం మధ్యాహ్నం భోజనం అనంతరం ముగ్గురు స్నేహితులతో కలసి ముగ్గుళ్ల గోదావరి రేవుకి స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తూ శివ శంకర్ ప్రమాదవశాత్తూ గోదావరిలో మునిగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీతానగరం ఎస్ఐ రామకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మిల్క్ డెయిరీలో తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నగరంలోని లక్ష్మీ గణేష్ మిల్క్ డెయిరీలో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నమూనాలను సేకరించారు. ధ్రువీకరించని కాటా, ప్యాకింగ్ లైసెన్స్ లేకపోవుడం, పెరుగు బకెట్లపై సంరక్షణ వివరాలు లేకపోవడంతో లీగల్ మెట్రాలజీ అధికారులు 3 కేసులు నమోదు చేశారు. 4 డొమెస్టిక్ సిలిండర్లను గుర్తించి 6ఎ కేసు నమోదు చేశారు. రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి కెఎస్ఎస్‌వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ నెయ్యి, నూనె మొదలనవి అనుమతులు లేకుండా తయారు చేసినా, అమ్మకాలు నిర్వహించినా చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకట రాజు, జగన్నాథరెడ్డి, మహేష్, నవీన్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి బాలాజీ, ఫుడ్ సేఫ్టీ అధికారి రత్తయ్య, జీవానందం, శివ పాల్గొన్నారు .

రూ.4 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని జగన్నాథపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో భాగంగా కారులో తరలిస్తున్న రూ.4 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలు చూపని కారణంగా నగదును సీజ్ చేశామని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

11 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని 11 మందిపై బైండోవర్ కేసులు నమోదయ్యాయని ఆర్‌డిఒ సుధాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వారి నుంచి ఒక్కొక్కరి నుంచి రూ.5 లక్షల చొప్పున వ్యక్తిగత పూచి కత్తులు తీసుకున్నామని వెల్లడించారు. రామచంద్రపురం సిఐ పి.దొరరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడమని వాటిని ఉల్లంఘించిన వారు రూ.5 లక్షల సొమ్ము చెల్లించవలసి వస్తుందన్నారు.

50 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని లంక పరివాహక గ్రామాలలో నాటు సారాను నిర్మూలించేందుకు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు దాడులు నిర్వహించారు. మంగళవారం వెలిచేరు, యుజి పాలెం శివారున నాటు సారాను తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 50 లీటర్ల నాటు సారాను స్వాధీన చేసుకున్నారు. ఈ దాడిలో నిందితుడు దుర్గారావు పరారయ్యాడని,త్వరలోనే పట్టుకుని అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

అదనపు కట్నంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ తరచూ భార్యను వేధిస్తున్న భర్త, అత్తమామలు, ఆడపడుచులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఎలమర్తి లక్ష్మీ భవానికి పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం సూర్యరావు పాలెంకు చెందిన ఎలమర్తి వెంకటశివ ఫణీంద్రసాయితో 2022లో వివాహం అయ్యింది. పెళ్లి సమయంలో కట్న కానుకలతోపాటు లాంఛనాలతో కాపురానికి పంపించారు. వీరి కాపురం కొన్నాళ్లు సజావుగాని సాగింది. ఇటీవల కాలంలో భర్త ఫణీంద్రసాయి చెడు వ్యసనాలకు బానిసై భార్యను అదనపు కట్నం తేవాలంటూ వేధిస్తున్నాడు. దీనికి అత్తమామలు, ఆడపడుచు వత్తాసుపలుకడంతో లక్ష్మీ భవాని మంగళవారం పోలీసులను ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి- కడియం

కడియం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.తులసిధర్ ఆధ్వర్యంలో ఎస్ఐ బి.నాగదుర్గాప్రసాద్ సిబ్బందితో కలిసి అక్రమ మద్యం విక్రయాలపై దాడులు నిర్వహించారు. ఎటువంటి లైసెన్స్,అనుమతి లేకుండా వేమగిరి తోట ప్రాంతంలో మద్యం సీసాలు అమ్ముతున్న గుత్తుల పురుషోత్తంను అరెస్టు చేశ్యారు. అతని నుంచి 8 విస్కీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. సారా తయారీ, విక్రయం, మద్యం అక్రమ విక్రయాలు, పేకాట, కోడిపందేల నిర్వహణ వంటి వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు.

ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల ప్రచారానికి అనుమతులు తప్పనిసరి అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. మంగళవారం ఎన్‌కోర్, నోడల్ అధికారులు, ఇతర అనుబంధ అధికారులతో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో 'సువిధ' యాప్ ద్వారా అందించే సేవలపై సమీక్ష చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచారాలకు అనుమతి కోసం సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.నిబంధనలు, నిర్ణీత రుసుము చెల్లించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించని దరఖాస్తులను తిరస్కరిస్తామన్నారు. సువిధ యాప్‌లో వచ్చిన సందేహాలను నివృత్తి కోసం కలెక్టరేట్, ఆర్ఒల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. మొదటిగా దరఖాస్తు చేసుకున్న వారికీ ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. అన్ని పార్టీలకు సమాన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఒకేరూట్‌లో వేర్వేరు పార్టీల ప్రచారానికి అనుమతిని ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ మేరకు దరఖాస్తులో తేదీ, సమయం, రూట్ స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు. ప్రచారం కోసం వినియోగించే వాహనాలు రికార్డులు ఆర్టిఒ ద్వారా నిర్ధారణ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కరపత్రలపై ప్రచురణకర్త పేరు, ముద్రించిన కాపీల సంఖ్య ఉండాలన్నారు. ఇంటింటికీ ప్రచారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించాలన్నారు. దరఖాస్తును తిరస్కరిస్తే అభ్యంతరాలను సరి చేసుకుని తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే రాజకీయ పార్టీలకు నియమ నిబంధనలపై అవగాహన కల్పించామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌పి పి.జగదీష్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, నోడల్ అధికారులు ఎ.ముఖలింగం, పిఎం సత్యవేణి, డిఎస్‌పి కె.శ్రీనివాసులు, జిల్లా అగ్నిమాపక అధికారి సిహెచ్ మార్టిన్ లూథర్ కింగ్, రవాణా అధికారి సిహెచ్ సంపత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

పది పరీక్షలకు 105 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలో మంగళవారం జరిగిన పదోతరగతి పరీక్షలకు 105 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఇఒలు బాలామణి, నెహ్రూజీ తెలిపారు. మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో 729 మంది పరీక్షలు రాశారని తెలిపారు.

గామన్ వంతెనను పరిశీలించిన కూటమి నాయకులు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరులో కుంగిన గామన్ వంతెన పిల్లర్ ప్రాంతాన్ని కూటమి నాయకులు మంగళవారం పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి పరిణామాలు గురించి తెలుసుకున్నారు. కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వంతెన దెబ్బ తినడానికి కారణం వైసిపి ప్రభుత్వమేనన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వంతెన పక్కనే ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి, డ్రెడ్జింగ్ చేయడం వల్లే ఇలాంటి పరిణామాలు ఎదురవుతాయని ప్రతిపక్షాలు తెలిపినా వినిపించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు డేగల రాము తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి అగ్రహారంలో గడప గడపకూ...

ప్రజాశక్తి - పెరవలి

మండలం కొత్తపల్లి అగ్రహారంలో ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు తనయుడు వరుణ్ సాయి మంగళవారం గడప గడపకూ.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఓటర్లలకు వివరించారు పార్టీలకు అతీతంగా అర్హత కలిగి అర్హులైన లబ్ధిదారులందరకు ప్రభుత్వ పథకాలు నేరుగా వారి ఖాతాలకు నగదు జమ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాల వెంకటేశ్వరరావు, పాల పద్మ, పిల్లా శ్రీను, ఎం.సాయిబాలాజీ, పాల నాగమ్మ నాయకులు పాల్గొన్నారు

దాతృత్వం చాటుకున్న చందన నాగేశ్వర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. 16వ వార్డులో నివాసం ఉంటున్న యేలా యేసు పద్మ అనే మహిళకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితుల రీత్యా పిల్లలను చదివించలేక ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న చందన పిల్లలకు ఆర్థిక సాయం అందించారు. పద్మ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పలు గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో కడింపాడు, మల్లేశ్వరం, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం తదితర గ్రామాల్లో బుధవారం కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్, టిడిపి మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు, భోగవల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతాయని టిడిపి, జనసేన మండల అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ (శ్రీను), పిప్పర రవికుమార్ తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశాలకు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు

పేరవరంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని పేరవరం గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం..గ్రామానికి చెందిన రైతు ఉందుర్తి వీర్రాజు చెత్తకు నిప్పు పెట్టాడు. ఆ మంటలు వెదురు చెట్లుకు అంటుకుని పూర్తిగా దగ్ధమవడంతోపాటు, పక్కనే ఉన్న ఆరు కొబ్బరి చెట్లు దహనం అయ్యాయి. రూ.10 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని కొత్తపేట ఫైర్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అధికారి కె. రాంప్రసాద్ తన సిబ్బంది సకాలంలో వచ్చి మంటలను అదుపు చేశారు.

మల్లవరంలో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని మల్లవరం గ్రామంలో వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి, మాజీ మంత్రి తోట నరసింహం, కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అమలయ్యేలా సిఎం జగన్ పాలన నిర్వహించారన్నారు. ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేసిన నాయకుడు జగన్ అన్నారు. 124 సార్లు బటన్ నొక్కి పేదలకు సాయం అందించారన్నారు. ఆయన కోసం రెండుసార్లు బటన్ నొక్కి ఎంఎల్ఎ తోట నరసింహంను, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ని గెలిపించి జగన్‌ను సిఎంను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సునీల్, నరసింహానికి స్వాగతం పలుకుతున్న నాయకులు

1 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చాగల్లు : మండలంలో ఏప్రిల్ 1 నుంచి 16 ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారి కె.వేణుగోపాల్ తెలిపారు. చాగల్లు మండలంలో 3,200 హెక్టార్లలో వరి పంట వేసినట్లు ఆయన తెలిపారు. సుమారు 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆర్‌బికెల్లో గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని, వివరాలకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

లింక్ దస్తావేజు పోయినది

నా క్లయింటు రాజమండ్రి, డో.నెం. 54-8-9, ఎ.వి.ఎ.రోడ్డు, అద్దేపల్లి కాలనీ కాపురస్తులు కూసు రామకృష్ణ, S/o. కూసు రామస్వామి ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింటు యొక్క **10064/1985, Dt. 4-12-1985,** రాజమండ్రి సబ్ రిజిష్టర్ నెంబరు గల లింక్ దస్తావేజు నా క్లయింటు రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక పై నెంబరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవల సిందిగా కోరుచున్నాము.

కె.జగదీష్‌కుమార్, అడ్వకేట్
డో.నెం. 12-3-32/1ఎ, ఆర్యాపురం
రాజమండ్రి, సెల్: 9446670329



కిరణ్‌కుమార్‌ను అభినందిస్తున్న తోట నరసింహం, రాంజీ

వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి సోషల్ మీడియా జగ్గంపేట నియోజకవర్గ కో- కన్వీనర్‌గా గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన ఇజ్జిన కిరణ్‌కుమార్‌ని నియమించారని ఆ పార్టీ అభ్యర్థి తోట నరసింహం తెలిపారు. నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో కిరణ్‌కుమార్ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టాన్ని గుర్తించి పార్టీ ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తోట నరసింహం, యువ నాయకుడు తోట రాంజీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు అడపా సురేష్, జిల్లా కో- కన్వీనర్ పాము సూరిబాబు, జెసిఎస్ జిల్లా కన్వీనర్ ఒమ్మి రఘురామ్, ఎలక్షన్ ఇంచార్జ్ అత్తులూరి సాయిబాబా, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

కడియం : కడియం మండలం వేమగిరిలో మంగళవారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలతో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు వినియోగానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించు కోవాలని, ప్రజాస్వామ్య విలువలు కాపాడాలంటూ ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎపిఎం బి.అప్పలకొండ, పంచాయతీ కార్యదర్శి కె.రాజశేఖర్, డిపిఎం బి.హేమంత్, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో అగ్ని ప్రమాదం

దేవరపల్లి : దేవరపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో మధ్యాహ్న భోజనానికి వంట చేస్తుండగా అగ్ని ప్రమాదం సంభవించింది. సిలిండర్ ట్యూబ్ లీకేజీ కారణంగా మంటలు వ్యాపించాయి. గమనించి మిడ్డేమీల్ కార్మికులు, ఉపాధ్యాయుల సాయంతో మంటలను ఆర్పేశారు. ఎంఇఒలు మాణిక్యం తిరుమల దాసు, కెఆర్ఎస్‌వివి.అప్పారావు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
AACF No. 129 of 2023

Between:
M/s. Sri Suryachandra Chits (P) Ltd., Regd. Office 1-4-116A/1, Main Road, Pithapuram, reptd. by Forman Cum Director L.V.Dora ***...Disputant***
AND
Katta Yedukondalu and Others ***...Opponents***

Opp. No-1: Katta Yedukondalu, S/o. Gangarao, age 58 yrs, Asst. Reserve Sub-Inspector, ID 1482, Head Quarters, DPD, Amalapuram.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 3,15,075/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 02-04-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. పై నెంబరు డిస్ప్యూట్‌లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజున అనగా **ది. 02-04-2024 ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Ordered of
Deputy Registrar of Chits
KAKINADA

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
AACF No. 131 of 2023

Between:
M/s. Sri Suryachandra Chits (P) Ltd., Regd. Office 1-4-116A/1, Main Road, Pithapuram, reptd. by Forman Cum Director L.V.Dora ***...Disputant***
AND
Utala Peddiraju and Others ***...Opponents***

Opp. No-5: Katta Yedukondalu, S/o. Gangarao, age 58 yrs, Asst. Reserve Sub-Inspector, ID 1482, Head Quarters, DPD, Amalapuram.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 10,85,011/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 5వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 02-04-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. పై నెంబరు డిస్ప్యూట్‌లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజున అనగా **ది. 02-04-2024 ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Ordered of
Deputy Registrar of Chits
KAKINADA

రాక్షపాలన అంతానికే కూటమి..

ప్రజాశక్తి - తాళ్లపూడి

రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సాగుతున్న రాక్షస పాలనను అంతమొందించడానికి టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఒక్కటయ్యాయని కొవ్వూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి, పోచవరం గ్రామాలలో ముప్పిడి పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడారు. జగన్ పాలనలో నిరుద్యోగం పెరిగిందన్నారు. ఎస్‌సి, బిసిలకు న్యాయం జరగలేదన్నారు. మట్టి, ఇసుక మాఫియాలను జగన్ తన చేతిలో ఉంచుకుని రాక్షస పాలన కొనసాగించారన్నారు. ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ నాయకులు కైకాల శ్రీను, కొటారు వెంకట్రావు, ఐ.మణికంఠ, ఎం.వెంకటేశ్వరరావు, రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
AACF No. 125 of 2023

Between:
M/s. Sri Suryachandra Chits (P) Ltd., Regd. Office 1-4-116A/1, Main Road, Pithapuram, reptd. by Forman Cum Director L.V.Dora ***...Disputant***
AND
Katta Yedukondalu and Others ***...Opponents***

Opp. No-1: Katta Yedukondalu, S/o. Gangarao, age 58 yrs, Asst. Reserve Sub-Inspector, ID 1482, Head Quarters, DPD, Amalapuram.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 3,16,000/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 02-04-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. పై నెంబరు డిస్ప్యూట్‌లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజున అనగా **ది. 02-04-2024 ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Ordered of
Deputy Registrar of Chits
KAKINADA

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY COLLEGE OF SPECIAL EDUCATION
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannaya University)
Uma Manovikas Nagar, Vakalapudi, KAKINADA - 533 005.
Ph.No. 0884-2306039, 94912 20349, 94401 19828

ADMISSION INTO B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (ID) Course under Management Quota & Spot Admission for the year 2023 - 24.

College Status : Non-Minority
Intake : 30

College Vacancy Position
Category A Left over Seats (Spot) : 15 + 3 (EWS)
Category B Management Quota : 7

Eligibility : Bachelor Degree or P.G with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet - 2023.

Photo Copies : SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the college office by Personally between 10 A.M. to 4 P.M. on or before 03-04-2024.

- S.P. Reddy, Executive Director and Correspondent

గ్రామపంచాయతి కార్యాలయం, ఘంటావారిగూడెం

ఆర్.ఒ.సి. నెం. 50/2023 — తేది:23-03-2024

షార్టు టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, ఘంటావారిగూడెం గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01-4-2024వ తేదీ నుండి 31-3-2025వ తేదీ వరకు వస్తు సేవలు సరఫరా కొరకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా ఈ క్రింది షెడ్యూలు నందు చూపిన ధరావతు చెల్లించి సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవచ్చును. ది. 30-03-2024 మధ్యాహ్నం 2.30 గంటల వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు ఉదయం 2.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో పంచాయతి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన సిబ్బందిచే సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు మరియు టెండర్ షెడ్యూల్ కొరకు ఆఫీసు పనిచేయు సమయంలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా చేయవలసిన సేవలు / వస్తువులు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	పి.డబ్ల్యు.ఎస్. స్కీం మోటార్ ఆపరేటర్లు-3	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
2.	పారిశుద్ధ్య కార్మికులు (స్వీపర్లు)-8	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
3.	వీధి దీపాల ఆపరేటర్ (ఎలక్ట్రీషియన్)-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
4.	వీధి దీపాల రిపేరుదారుకు హెల్పర్-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
5.	శానిటరీ సూపర్‌వైజర్ కామ్ మేస్త్రి-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
6.	పంచాయతి పారిశుద్ధ్య చెత్త తరలింపు ట్రాక్టర్ సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
7.	పంచాయతీకి అవసరమైన ప్రజారోగ్య మందుల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
8.	ప్రజారోగ్య పనిముట్లు సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
9.	వీధి విద్యుత్ దీపాల విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
10.	రక్షిత మంచినీటి సరఫరా విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-

సం/- పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, ఘంటావారిగూడెం
నల్లజర్ల మండలం

గ్రామపంచాయతి కార్యాలయం, దూబచర్ల

ఆర్.ఒ.సి. నెం. 50/2023 — తేది:23-03-2024

షార్టు టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01-4-2024వ తేదీ నుండి 31-3-2025వ తేదీ వరకు వస్తు సేవలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా ఈ క్రింది షెడ్యూలు నందు చూపిన ధరావతు చెల్లించి సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవచ్చును. ది. 30-03-2024 ఉదయం 11.00 గంటల వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు ఉదయం 11.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో పంచాయతి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన సిబ్బందిచే సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు మరియు టెండర్ షెడ్యూల్ కొరకు ఆఫీసు పనిచేయు సమయంలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా చేయవలసిన సేవలు / వస్తువులు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	పి.డబ్ల్యు.ఎస్. స్కీం మోటార్ ఆపరేటర్లు-8	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
2.	పారిశుద్ధ్య కార్మికులు (స్వీపర్లు)-15	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
3.	వీధి దీపాల ఆపరేటర్ (ఎలక్ట్రీషియన్)-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
4.	వీధి దీపాల రిపేరుదారుకు హెల్పర్-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
5.	శానిటరీ సూపర్‌వైజర్ కామ్ మేస్త్రి-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
6.	ఫాగింగ్ మిషన్ కామ్ బ్రష్ కట్టర్ ఆపరేటర్లు-2	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
7.	పంచాయతి పారిశుద్ధ్య చెత్త తరలింపు ట్రాక్టర్ సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
8.	పంచాయతీకి అవసరమైన ప్రజారోగ్య మందుల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
9.	ప్రజారోగ్య పనిముట్లు సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
10.	వీధి విద్యుత్ దీపాల విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
11.	రక్షిత మంచినీటి సరఫరా విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-

సం/- పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, దూబచర్ల
నల్లజర్ల మండలం

In the Court of Hon'ble IV Addl. Junior Civil Judge, Kakinada
O.S. No. 464/2023

Between:
Koppula Veerababu ***...Plaintiff***
AND
Peddimudi Gani Lakshmi ***...Defendant***

To:
Defendant:
Peddimudi Gani Lakshmi, W/o. Nookaraju, R/o. D.No. 3-51/A, Near Sachivalayam, Vakatippa, U.Kothapalli (M), Kakinada District.

Please take notice that the above suit filed by Plaintiff against you stands posted **to 22-04-2024** for your appearance in person or through your counsel **at 10.30 a.m.** before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.

//By Order of the Hon'ble Court//

S.MURTUJA
Advocate, Kakinada
Cell: 9652538888

In the Court of Hon'ble IV Addl. Junior Civil Judge, Kakinada
I.A. No. 297/2023 in **O.S. No. 464/2023**

Between:
Koppula Veerababu ***...Petitioner/ Plaintiff***
AND
Peddimudi Gani Lakshmi ***...Respondent/ Defendant***

To:
Respondent:
Peddimudi Gani Lakshmi, W/o. Nookaraju, R/o. D.No. 3-51/A, Near Sachivalayam, Vakatippa, U.Kothapalli (M), Kakinada District.

Please take notice that the above interloculatory Application filed by Petitioner/ Plaintiff against you stands posted **to 22-04-2024** for your appearance in person or through your counsel **at 10.30 a.m.** before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.

//By Order of the Hon'ble Court//

S.MURTUJA
Advocate, Kakinada
Cell: 9652538888

మహారాజశ్రీ IX వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టులో, రాజమహేంద్రవరం
G.O.P. 86/2023

బిట్వీన్:
దొడ్డిపట్ల సత్యవతి -పిటీషనర్
మరియు
NIL -రెస్పాండెంట్

ప్రకటన

పై నెంబరు గార్డియన్ ఓ.పి. గ్రంధము నందు పిటీషనరు వారి మనుమరాలు అయిన (కుమారుడి కూతురు) దొడ్డిపట్ల దర్శిని తరపున గార్డియన్‌గా నియమించమని కోరుతూ పైన తెల్పిన కోర్టులో పిటిషన్‌ను దఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 03-04-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై తమ యొక్క ఆక్షేపణలను తెలుపవలెనని ఈ జనరల్ పబ్లికేషన్ ద్వారా యావన్మందికి తెలియచేయడమైనది.

పి.అప్పారావు, అడ్వకేట్
రాజమహేంద్రవరం
సెల్: 9866128918

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 80/2018, E.P. 65/2017
O.S. 305/2008

Between:
పిటీషనరు/ DHr:
కొనిజేటి నాగమణి, W/o. వెంకట సుబ్బారావు, స్త్రీ, హౌస్ వైఫ్, డో.నెం. 7-1-87, గణపతి సెంటర్, సా॥ నిడదవోలు, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.

Vs

రెస్పాండెంట్లు/ JDrs:
1) గుంటూరు సామ్రాజ్యం (died)
2) గుంటూరు సత్యనారాయణరెడ్డి
3) గుంటూరు శ్రీనివాసులు రెడ్డి
4) గుంటూరు తిరుమలరెడ్డి

...Respondents/ Proposed LRs of Deceased Sole Respondent

4వ రెస్పాండెంటు: గుంటూరు తిరుమలరెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, ప్రైవేటు ఎంప్లాయి, కుమ్మలవీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటిషనులో చనిపోయిన 1వ రెస్పాండెంటు స్థానే ఆమె వారసులుగా 4వ రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను 4వ రెస్పాండెంటు నోటీసు తీసుకొని ఉండలేదు. కాబట్టి పై నెంబరు పిటిషనులో 4వ రెస్పాండెంటుకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 04-4-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పిటిషను తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

ఎస్.సుబ్బారావు
కొవ్వూరు — అడ్వకేట్, కొవ్వూరు
ది.23-3-2024 — సెల్:9492917811